News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :193 | ఖమ్మం | బుధవారం, ఆగస్టు 27, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఓటర్ అధికార్ యాత్రలో సీఎం

## బిహార్‌లో రాహుల్, ప్రియాంకలతో కలిసి ర్యాలీ

బిహార్‌లో కాంగ్రెస్ ముఖ్యనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్నారు. వారితో పాటు ర్యాలీ నిర్వహించారు. రానున్న బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమిని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఉదయం దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాహుల్, ప్రియాంకలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిహార్‌లోని దర్భంగా వెళ్లారు. వారితో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. తెలంగాణ మంత్రులు, నేతలు విడిగా మరో విమానంలో వెళ్లారు. తెలంగాణ స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు తీసుకుంటున్న చర్యలను రేవంత్‌రెడ్డి అగ్రనేతలకు వివరించినట్లు సమాచారం. రానున్న బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో కూడా చురుగ్గా పాల్గొని పార్టీ విజయం కోసం కృషి చేయాలని సీఎంకు ప్రియాంక, రాహుల్ సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎ

వివరాలు 2లో..


### చికితను అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికితను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందించారు. 'తెలంగాణ బిడ్డ చికిత మరిన్ని ఘన విజయాలు అందుకోవాలి' అని ఆకాంక్షించారు.




# గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఎస్ఈసీ కసరత్తు

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు.. ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల



- ఈ నెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల
- 29న జిల్లా స్థాయి, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం
- సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) విడుదల చేసింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. ఈ నెల 29న జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. ఓటరు జాబితాపై ఈ నెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.




### పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు

- ఓటు చోరీకి పాల్పడితే అన్ని పార్లమెంట్ స్థానాలను బీజేపీయే గెలిచేదన్న ఎంపీ
- అందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళదామా? అని సవాల్
- కాంగ్రెస్ ఎనిమిది చోట్ల ఎలా గెలిచిందని ప్రశ్న



పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని, ఓటు చోరీకి పాల్పడి ఉంటే దేశంలోని అన్ని పార్లమెంట్ స్థానాలను తామే గెలుస్తామని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.

వివరాలు 2లో..


### తెలంగాణకు హెచ్చరిక... నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- నేడు ఏడు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరిక
- అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు



తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. కొన్ని జిల్లాలకు భారీ

వివరాలు 2లో..



మీరు చేసే ప్రతి కార్యం వినాయకుని ఆశీస్సులతో విజయవంతం కావాలని మనసారా కోరుకుంటూ మీకు, మీ కుటుంబ సభ్యులకువినాయక చవితి శుభాకాంక్షలు

### సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. నేడు(బుధవారం) వినాయక చవితి సందర్భంగా సీకే న్యూస్ కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 29.08.2025

### ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..

# 'కాళేశ్వరం' నివేదికపై చర్చ!

- సభ ముందుకు జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ కాళేశ్వరం నివేదిక
- ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- అసెంబ్లీలో చర్చించాకే కాళేశ్వరం అవకతవకలపై చర్యలని కోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

వివరాలు 2లో..



తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం



# వామ్మో కుక్కలు..

## మాసాయిపేటలో 20 మందిపై కుక్కల దాడి.. నలుగురి పరిస్థితి విషమం

వీధికుక్కల దాడితో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వీధుల్లోకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. కుక్క కనిపించిందా అంతే భయంతో వణికిపోతున్నారు. వీధుల్లో స్వైర విహారం చేస్తూ చిన్నా పెద్దా అందరిపై దొరికిన వాళ్లను దొరికినట్లే కరిచి గాయపరుస్తున్నాయి. మంగళవారం (ఆగస్టు 26) మెదక్ జిల్లాలో వీధికుక్కలు రెచ్చిపోయాయి. మాసాయిపేటలో

వివరాలు 2లో..

# బీజేపీలో నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నరు..

## సొంత పార్టీ నేతలపై ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఆగ్రహం



- సంస్థాగత ప్రధాన కార్యదర్శికి ఫుట్‌బాల్ కానుకగా ఇచ్చి నిరసన
- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారంపై అసంతృప్తి
- ఒకరిని కలిస్తే మరొకరిని కలవమంటున్నారని ఆవేదన



హైదరాబాద్: బీజేపీ ఆఫీసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి చంద్రశేఖర్ తివారికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫుట్ బాల్ ను గిఫ్ట్ గా పంపి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పార్టీలో తనను ఫుట్ బాల్ ఆడు కుంటున్నారని ఆవేదనన వ్యక్తం చేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహరంపై కొండా ఆగ్రహంతో ఉన్నారు. ఈ విషయమై చంద్రశేఖర్ తివారిని కలిస్తే రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును కలువమన్నారని అన్నారు. ఆయనను కలిస్తే అభయ్ పాటిల్ వద్దకు వెళ్లమన్నారని చెప్పారు. అభయ్ పాటిల్ వద్దకు వెళ్తే ఆయన ఇంకొకరి పేరు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్ర మాల సమన్వయలోపంపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అసలు రేవంత్ రెడ్డి ఎవరు?

## ప్రశాంత్ కిశోర్ తీవ్ర ఆగ్రహం

- బీహార్ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి జోక్యం ఏమిటన్న ప్రశాంత్ కిశోర్
- రేవంత్ రెడ్డికి బీహార్‌లో ఏం పని అని నిలదీత
- బీహార్‌ను అవమానించాడని ఆగ్రహం



మాజీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

### కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా...

# పీసీసీ చీఫ్ ఒక గజినీ

- బీజేపీ ఎంపీల గెలుపుపై దొంగ ఓట్ల ఆరోపణలను ఖండించిన బండి సంజయ్
- ఆరు గ్యారంటీల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్న
- కరీంనగర్‌లో ఒకే మైనారిటీ ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని ఆరోపణ



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు.

వివరాలు 2లో..

## పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు

-మొదటిపేజీ తరువాయి

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యత మరిచి మాట్లాడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ ఎంపీలందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళతామని, దానికి కాంగ్రెస్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. రాజీనామా చేసే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.మేం ఓట్ల చోరీకి పాల్పడినట్టయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎనిమిది చోట్ల ఎలా గెలిచింది, అసదుద్దీన్ ఒవైసీ ఎలా విజయం సాధించారని నిలదీశారు. దమ్ముంటే మీ ఎనిమిది మంది ఎంపీలతో రాజీనామా చేయించాలని, తాము కూడా రాజీనామా చేస్తామని అన్నారు. కొత్త ఓటరు లిస్టుతో మళ్లీ ఎన్నికలకు వెళదామని వ్యాఖ్యానించారు. అప్పుడు వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుస్తాయని అన్నారు.బీజేపీని అడిగి కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. కుంటిసాకులు చెప్పకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై నిజాయతీగా కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ లోపం కారణంగానే యూరియా కొరత తలెత్తిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని యూరియా కొరత ఇక్కడే ఎందుకు ఉందని ప్రశ్నించారు.

## క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 2కే రన్



ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ విభాగం, నూతన సర్వీసులు క్రీడలు హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, కామారెడ్డి అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్ అద్వర్యంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి సహకారంతో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినము పురస్కరించుకొని ఈనెల 23 నుంచి 31 వరకు వివిధ రకాల ఈవెంట్స్ నిర్వహిస్తున్నాము ఇందులో భాగంగా మంగళవారం మునిసిపల్ కార్యాలయం నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు 2కే రన్ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీమతి. చైతన్య రెడ్డి మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీమతి వీణ లు కాగడా వెలిగించి పచ్చ జెండా ఊపి ఇట్టి 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి, అధ్యక్షుడు, డా౹౹జైపాల్ రెడ్డి సెక్రెటరీ డా౹౹ అనిల్ కుమార్ , అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు శ్రీ. వెంకట్ రెడ్డి , శ్రీ హీరాలాల్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి, మరియు క్రీడా సంఘాల కార్యదర్శులు, జిల్లా వ్యాయమ ఉపాధ్యయులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇతర క్రీడా సంఘం అధ్యక్ష/కార్యదర్శులు, కళాశాల విద్యార్థులు, ఆర్మీ శిక్షణ పొందుతున్న యువకులు మరియు తదితరులు సుమారు 100 మంది 2కే రన్ లో పాల్గొన్నారు.

## వాజేడు నాగారం హైస్కూల్ లో మట్టి వినాయక తయారు చేస్తున్న, విద్యార్థులు,



ములుగు జిల్లా. వాజేడు మండలం లో వాజేడు నాగారం హైస్కూల్ లో కొంతమంది, విద్యార్థులుకలసి, పర్యావరణా నికి హాని కలిగించని ప్రకృతి హిత వినాయక విగ్రహాలు తయారు చేయడానికివింనూత్న ప్రయత్నం చేశారు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ లొ విద్యార్థులు స్వయంగా మట్టి గణపతులను తయారు చేసి వాటిని సహా విద్యార్థులకు పంపిణి చేశారు, కుత్రిమ రసయనా తో తయారయ్యే విగ్రహాలు వాడితే వాయు వు జల వాతావరణకాలుష్యపెరిగే ప్రమాదం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం అనందరావు అవగాణ కల్పించారు. ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## ఓటర్ అధికార్ యాత్రలో సీఎం

- మొదటి పేజి తరువాయి

–రిద్దరితో పాటు, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తదితరులతో కలిసి రేవంత్ పాల్గొన్న ఓటర్ అధికార్ ర్యాలీకి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
'ఓట్ చోర్– గద్దీ ఛోడ్' అనే నినాదంతో రాహుల్‌గాంధీ ఓటర్ అధికార్ యాత్ర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం పదోరోజు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి ప్రజలను పలకరిస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తదితరులు ప్రియాంకను కలిసి విడిగా మాట్లాడారు. తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనలో భాగంగా చేపట్టిన కులగణన సర్వే, దాని ప్రకారం అసెంబ్లీలో బిల్లు ఆమోదం వివరాలను ఆమెకు చెప్పారు. మంగళవారం సాయంత్రం సీఎం, మంత్రులు తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. తెలంగాణలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర వివరాలను సైతం ప్రియాంకకు వివరించినట్లు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

# నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు.. పోక్సో కేసులో దోషికి 51 ఏళ్ల జైలు శిక్ష

నల్గొండ: పోక్సో కేసులో నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దోషికి 51 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. క్రైమ్ నం.242/2021, తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. (S.C. నం.94/2022)లో, తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన
నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.
అత్యాచారానికి 20 సంవత్సరాల కారాగార శిక్ష, POCSO చట్టం కింద మరో 20 సంవత్సరాల కారాగార శిక్ష, SC/ST (సంబంధిత సెక్షన్) చట్టం కింద 10 సంవత్సరాల కారాగార శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. వీటితో పాటు.. IPC సెక్షన్ 506 కింద ఒక సంవత్సరం కారాగార శిక్షను కూడా విధించారు. బాధితురాలు.. 16 ఏళ్ల బాలిక (ST కమ్యూనిటీకి చెందిన అమ్మాయి).నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు.
జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో(ఆగస్ట్ 2025) ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్‌ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్‌బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.
పదేండ్ల పాటు సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. పోలీసులు సమర్పించిన ప్రూఫ్స్?తో సెక్షన్ 376–ఏ, 302, 201 , లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం 2012లోని సెక్షన్ 6 కింద నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్?చార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

### ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..

# 'కాళేశ్వరం' నివేదికపై చర్చ!

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 30 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనుంది. దాదాపు ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశాల్లో కాళేశ్వరం నివేదికపైనే ప్రధానంగా చర్చ జరగనుండటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉంది.
కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. విచారణ సందర్భంగా, అసెంబ్లీలో నివేదికపై చర్చ జరిపిన తర్వాతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరపున కోర్టుకు స్పష్టం చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఒకవేళ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఐదు వారాలకు వాయిదా వేసింది.

### కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా...

# పీసీసీ చీఫ్ ఒక గజినీ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమని, కరీంనగర్‌తో పాటు 8 నియోజకవర్గాల ప్రజలను అవమానించారని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వ్యక్తి దొంగ ఓట్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. "గతంలో నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పుడు, ఒక బీసీగా స్పందించానని చెప్పిన మహేశ్ గౌడ్, ఇప్పుడు నేను బీసీని కాదని చెప్పడం విడ్డూరం. ఆయన్ను చూస్తే నాకు గజినీ సినిమా గుర్తుకొస్తోంది" అంటూ ఎద్దేవా చేశారు. దొంగ ఓట్ల గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు, జగిత్యాలలో జరిగిన ఓట్ల చోరీ గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు.
అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. "మహిళలకు ఇస్తామన్న రూ. 2,500, పెంచుతామన్న పింఛన్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, స్కూటీలు ఎక్కడికి పోయాయి రేవంత్ రెడ్డి?" అని నిలదీశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ నేతలను రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు నయా పైసా కూడా విడుదల చేయలేదని దుయ్యబట్టారు.
బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లోని కొన్ని మైనారిటీ ఇళ్లలో ఒక్కో ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మం, సనాతన ధర్మం కోసం బీజేపీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.
"భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెస్ నేతలు ఎక్కడికి పోయారు? హిందూ పండుగలకు గుళ్లలో సౌండ్ పెట్టొద్దని చెప్పడం దుర్మార్గం" అని మండిపడ్డారు. యూపీఏ హయాంలోనే దేశంలోకి రోహింగ్యాలు పెద్ద ఎత్తున ప్రవేశించారని, టోపీలు పెట్టుకుని డ్రామాలు ఆడేది కాంగ్రెస్ నేతలేనని ఆయన విమర్శించారు.

### 'ఆపరేషన్ సిందూర్'

# గణేశుడు...

హైదరాబాద్ నగరంలో వినాయక చవితి ఉత్సవ శోభ నెలకొంది. విభిన్న రూపాల్లో కొలువుదీరిన గణనాథులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ పాతబస్తీలో ఏర్పాటు చేసిన ఓ వినూత్న గణేశుడి విగ్రహం అందరి దృష్టినీ తనవైపు తిప్పుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' అనే థీమ్‌తో వైమానిక దళ అధికారి రూపంలో ఉన్న ఈ గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు.పాతబస్తీ పరిధిలోని లలిత బాగ్ డివిజన్‌లో మల్లికార్జునస్వామినగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ విగ్రహాన్ని ప్రతిష్టించింది. దేశ రక్షణలో కీలకపాత్ర పోషించే సైనికులకు నివాళిగా ఈ రూపాన్ని ఎంచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక విగ్రహం, మండపం ఏర్పాటు కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వారు పేర్కొన్నారు. వైమానిక అధికారి దుస్తుల్లో గంభీరంగా కనిపిస్తున్న ఈ గణనాథుడిని చూసేందుకు భక్తులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.ప్రతి ఏటా ఒక కొత్త థీమ్‌తో గణేశుడిని ఏర్పాటు చేయడం తమ ఆనవాయతీ అని, ఈసారి దేశభక్తిని చాటేలా ఈ ప్రయత్నం చేశామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ వినూత్న గణపతితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు యువత ఆసక్తి చూపుతోంది. ఈ ప్రత్యేక థీమ్ వినాయక చవితి వేడుకలకు కొత్త శోభను తీసుకొచ్చిందని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అసలు రేవంత్ రెడ్డి ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

బీహార్ రాజకీయాల్లో రేవంత్ జోక్యం చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. "అసలు రేవంత్ రెడ్డి ఎవరు? బీహార్‌లో ఆయనకు ఏం పని?" అని ప్రశ్నించారు.బీహార్‌తో రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటని,
ఆయన స్థాయి ఏమిటని ప్రశాంత్ కిశోర్ నిలదీశారు. ఒకవైపు బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడి, మరోవైపు అదే బీహార్‌కు ఓట్లు అడగడానికి ఎలా వస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వైఖరిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీహార్‌ను అవమానించే నాయకులను కాంగ్రెస్ కలిగి ఉందని, ఇది రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

## నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ఈ ఉదయం వాయవ్య బంగాళాఖాతం, ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. ఇది రానున్న రెండ్రోజుల్లో పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణలో మంగళ, బుధవారాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తాయని అంచనా వేశారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం, ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తూర్పు తెలంగాణలోని జిల్లాల్లో కుండపోత వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.ఇక రేపు ఖమ్మం, కొమురంభీం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని తెలిపింది. వీటితో పాటు ఆదిలాబాద్, హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన నివేదికలో స్పష్టం చేసింది.

## వామ్మో కుక్కలు..

-మొదటిపేజీ తరువాయి

20మందిపై వీధికుక్కలు దాడి చేశాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెంకట్రావుపేటలో ఏడాది చిన్నారిపై పిచ్చి దాడితో తీవ్రగాయాలయ్యాయి. దేశవ్యాప్తంగా వీధికుక్కల దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. వీధికుక్కల దాడులతో ఎటువంటి నిర్ణయం తీసుకోవాలో స్థానిక ప్రభుత్వం డైలమాలో పడ్డాయి. ఇటీవల ఢిల్లీలో వీధికుక్కల నియంత్రణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. వీధికుక్కలను షెల్టర్లకు తరలించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే జంతు ప్రేమికులు మాత్రం సుప్రీంకోర్టు తీర్పులపై ఆందోళన వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ సాక్షిగా గ్రామపంచాయతీ నిర్లక్ష్యం

● డెంగు మలేరియా, ప్రమాదం పెరుగుతుంది,



**ఆగస్టు 26 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో పారిశుద్ధ్యం పరిస్థితి దారుణ స్థితిలో ఉంది. ఎక్కడ చూసినా చెత్త,దర్శనం కలిగిస్తుంది. చేగుంట పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చుట్టుపక్క ఉన్న కాలనీవాసులు,బీభత్సంగా చెత్తతో పాటు మద్యం బాటిల్లు అంబేద్కర్ విగ్రహం ముందు వేస్తున్నారు, ఈ విషయం పైన అనేకసార్లు ఇక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు ఎన్నోసార్లు అధికారులకు అంబేద్కర్ విగ్రహం దగ్గర చెత్త వెయ్యనీయకూడదని విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు చెత్త దోమల, వల్ల, మలేరియా, జ్వరం లాంటిది వస్తాయని ఆటో డ్రైవర్ భయాందోళన పడుతున్నారు, ఈ విషయం పైన అధికారులు వెంటనే స్పందించగలరని వారు కోరారు,

ఈ కార్యక్రమంలో, ఆటో డ్రైవర్ కట్ట శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, శ్రీకాంత్, పాల్గొన్నారు,

# ప్రజల పై కుక్కల దాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు





**ఆగస్ట్ 26 (సీ కే న్యూస్) చేగుంట:**
మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో సాయంత్రం వీధి కుక్కలు, స్థానికులపై దాడి చేశాయి, ఒక్కసారిగా దాడి చేయడంతో 16 మందికి గాయాలయ్యాయి, నలుగురి పరిస్థితి విషమంతో,తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు, సి హెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ అమర్ సింగ్ పర్యవేక్షణలో గాయపడిన వారిని చికిత్స అందిస్తున్నామని అన్నారు, పట్టణంలో గంటన్నర వ్యవధిలో కుక్కలు బీభత్సం సృష్టించినాయని, కనిపించిన వారిపై విచక్షణ రహితంగా, దాడి చేయడంతో, అనిల్ కుమార్, సురేష్, శేఖర్, చంద్రయ్య, నితిన్, బాబు, సాయిలు, యాదిరెడ్డి, అవంతిక, లక్ష్మి, అనూష, సత్యనారాయణ, షబానా, మన్సుక్ దీక్షిత, వెంకటేష్, గాయాలయ్యాయి, వీరికి డాక్టర్ అమర్ సింగ్ అవసరమైన ఇంజక్షన్లు మందులు వేసినట్లు తెలిపారు, ఈ కథనంలో పట్టణ ప్రజల్లో నెలకొంది, పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న వీధి కుక్కల సంఖ్యను నియంత్రించకపోతే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవుతాయని స్థానికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే అధికారులు స్పందించి కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలి ప్రజలు డిమాండ్ ఆందోళన చెందుతున్నారు,

# మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి.....!





● భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు.
● ప్రముఖ యూట్యూబ్ ఛానల్ సీఈవో ధరావత్ పవన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 26,** ప్రకృతి సిద్ధమైన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. కెమికల్ కలిసిన రంగులతో ఆకర్షవంతంగా తయారు చేసే ప్లాస్టఫర్ విగ్రహాలతో పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని అటువంటి విగ్రహాలను పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేస్తే ఆ నీరు సైతం కలుషితంగా మారి ప్రజారోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆయన అన్నారు. పకృతిలో సహజంగా దొరికే పూలు ఆకులు వివిధ రకాల పత్రితో వినాయకుని పూజించడం ఏ విధంగా అయితే సంప్రదాయం మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడం కూడా అంతే ప్రాధాన్య ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ సీఈవో ధరావత్ పవన్ మరియు బ్యూరో బి.సందీప్ ఆధ్వర్యంలో ప్రకృతిని కాపాడాలని ఉద్దేశంతో మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్ఐ బుద్ధ నరసింహా రావు విష్యం, బి సి ఎం ప్రెస్ క్లబ్ సెక్రటరీ బి. సాయి కౌశిక్ ,బి సి ఎం ప్రెస్ క్లబ్ ట్రెజరర్ పి. జీవన్ శివ, కే నవీన్, భూక్యా రంజిత్, ఉప్పు రాజు, శివ, రాము, పారిల్లి సంతోష్ కుమార్, సీనియర్ పాత్రికేయులు సుధీర్, పర్యావరణ ప్రేమికులు కడారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోజువారి సమస్యల పరిష్కారం చూపే దిశగా బోధన ఉండాలి.





**సి.కె న్యూస్ ఆగస్టు 26 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** ధర్మసాగర్ మండల స్థాయి ఉపాధ్యాయుల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ మేళాను మండల తాసిల్దార్ సదానందం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తమ బోధనలను విద్యార్థులు తమ రోజువారి ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించేలా కృత్యాదారులతో చేయాలని అన్నారు .ధర్మసాగర్ మండలంలోని 26 పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొని తెలుగు, ఆంగ్లం ,గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలలో వారు తయారు చేసిన కృత్యాలను ప్రదర్శించారు .న్యాయ నిర్ణయితలుగా డైట్ విశ్రాంత అధ్యాపకులు సోమయ్య ,సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి, సుమన్లు మూల్యాంకనం చేసి 10 ప్రతిభావంతంగా ఉన్న కృత్యాలను జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని ధర్మసాగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్, బాలికల ఉపాధ్యాయులు మురళి సమన్వయం చేయగా, ముగింపు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రము అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 26,** వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం బంజర గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, రోగుల రికార్డులు, రిజిస్టర్లు, ఔషధ నిల్వలు, వ్యాక్సిన్ భద్రత, ల్యాబ్ సదుపాయాలను నిశితంగా పరిశీలించారు.

తనిఖీ సందర్భంగా వైద్యులు,నర్సింగ్ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్ ,ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సమయానికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సేవలలో ఎలాంటి లోపం జరగరాదని ఆయన స్పష్టం చేశారు.

ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, మందుల పంపిణీ, హాజరు రికార్డులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాక్సిన్ నిల్వ ఫ్రీజర్‌ను స్వయంగా పరిశీలించి కోల్డ్‌చెయిన్ సక్రమంగా నిర్వహించబడుతోందో లేదో తనిఖీ చేశారు. టీకా భద్రత విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా భవనంలోని పైకప్పు స్లాబ్ లీకేజీ సమస్యను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు.

జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన వైద్యసేవల కేంద్రంగా మారాలని, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను మరింత విశ్వాసంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అదేవిధంగా, జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ ప్రాథమిక వైద్య సదుపాయాలు మెరుగుపరిచి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్నారు.

ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డాక్టర్ కృష్ణకుమారి, పి హెచ్ ఓ శ్రీనివాస్, ఎల్ టి శృతి, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ఫార్మాసిస్ట్ లలిత, మెడికల్ అసిస్టెంట్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం...

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి**




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -26:**
గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్బస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీలపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ ప్రారంభించిన.- వ్యవసాయ అధికారి, హరి ప్రసాద్

**ఆగష్టు 26 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల పరిధిలోని మక్కరాజపేట గ్రామంలో నల్లపూ భాస్కర్ రెడ్డి మరియు నల్లపూ లావణ్య అనే రైతులు 9 %ఖఎతీ% ల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభించడం జరిగింది. వానకాలం 2025- 26 సంవత్సరంకి గాను ఆయిల్ ఫామ్ తోటల సాగుకు 30 మంది రైతులు ముందుకు రావడం జరిగింది మొత్తం మండలంలో 50 ఎకరాలకు పైగా భూమిని గుర్తించడం జరిగింది . ఇందులో భాగంగా మొక్కల డిడి, డ్రిప్ డిడి పూర్తి చేసుకున్న రైతులకి ముందుగా ప్రణాళిక బద్ధంగా ప్లాంటేషన్ చేయడం జరుగుతుంది. ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీని అందజేయడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకి డ్రిప్ సిస్టం కి సంబంధించి 100% సబ్సిడీ కాగా బీసీలకు 90% ఇతరులకు 80% రాయితీ లభిస్తుంది మొక్కలకు సంబంధించి 90% సబ్సిడీ అందించడం జరుగుతుంది.ఆయిల్ ఫామ్ పంటకి చీడపీడల బెడద తక్కువగా ఉంటుంది మరియు కోతుల బెడద ఉండదు. ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటలు కూడా వేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ వారు ఉత్పత్తిని కొనుగోలు చేయడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కాబట్టి రైతులందరూ సబ్సిడీని ఉపయోగించుకుని సాగుకు ముందుకు రావాల్సిందిగా మండల వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్ సార్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఏఓ, హరిప్రసాద్ సార్, ఎంఈఓ, లు కళ్యాణి, భూపాల్ ఫీల్డ్ ఆఫీసర్ సుజాత మరియు రైతులు పాల్గొన్నారు,

ఇతర సందేహాలు మరియు సలహాల కొరకు సంప్రదించవలసిన నెంబర్ 8977725905



# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

## జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 26,** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దుమ్ముగూడెం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 26,**
దుమ్ముగూడెం మండలం రామారావు పేట పంచాయతీ ఒడ్డు గుంపు గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐటిసి పి ఎస్పీ డీ భద్రాచలం మహిళా సమితి ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం మహిళా సమితి సెక్రటరీ మాధవి పాల్గొన్నారు. ఆమెతో పాటుగా మహిళా సమితి కోర్ కమిటీ కూడా పాల్గొని విద్యార్థులకు షూ పంపిణీ చేయటం జరిగింది
దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ ఐటిసి పి ఎస్ పి డి మహిళా సమితి తరపున గత 45 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేయటం జరుగుతుంది అని దానిలో భాగంగానే మంగళవారం విద్యార్థులకు షూ నీడ్ అని తెలుసుకొని షూ పంపిణీ చేయటం కోసం ఇక్కడికి రావడం జరిగిందని విద్యార్థులందరికీ షూ పంపిణీ చేసి బిస్కట్ ప్యాకెట్లు, చాక్లెట్స్ ఇవ్వడం జరిగిందని ఎక్కడైనా పేద విద్యార్థులు ఉన్నచోట ఎటువంటి అవసరం ఉన్న మమ్మల్ని సంప్రదిస్తే అక్కడ ఉన్నటువంటి అవసరాలలో ఏదో ఒకటి తీర్చడానికి భద్రాచలం మహిళా సమితి ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది అని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో హెచ్ఎం జె జ్యోతి, మరియు ఐటిసి పీ ఎస్ పీ డీ.మహిళా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు, చేగుంట మండల ప్రజలకు




**ఆగష్టు 26 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట పట్టణానికి చెందిన సంఘ సేవకులు అయిత పరంజ్యోతి చేగుంట మండల ప్రజలకు మరియు పట్టణ ప్రజలకు బోజ్జ గణపయ్య వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సంవత్సరం అంతా సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరి పైన వినాయకుని ఆశీస్సులు ఉండాలని వారు కోరారు,

## న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 27.** ఐలురాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్
భువనగిరి, ఆగస్టు 26:
న్యాయవాది శ్రీకాంత్ పై కూకట్ పల్లి లో దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తక్షణమే న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని .ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.
సోమవారం రోజున ఓ కేసు విచారణలో భాగంగా అడ్వకేట్ కమీషన్ గా నియమితులైన కూకట్ పల్లి హైదరాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ కోర్టు వారెంట్ అమలు చేస్తున్న సందర్భంగా జెడిఆర్ లు మరియు వారి అనుచరులు కర్రలతో దాడి చేయడంతో న్యాయవాది శ్రీకాంత్ కు అనేక గాయాలు అయ్యాయని తెలిపారు. ఇది కేవలం ఒక వ్యక్తిగత న్యాయవాదిపై జరిగిన దాడి కాదని న్యాయవాద సమాజంపై మరియు కోర్టు గౌరవంపై జరిగిన తీవ్రమైన దాడి అని అన్నారు. న్యాయవాదులపై వరుస దాడులు జరుగుతుండడం చూస్తుంటే న్యాయవాద వృత్తిని జటిలం చేస్తున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఈ దాడులను అరికట్టడంలో విఫలమయ్యాయని విమర్శించారు. దోషులపై వెంటనే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మరియు న్యాయవాదులు తమ వృత్తిపరమైన విధులు నిర్వర్తించేటప్పుడు వారి భద్రత మరియు భద్రత నిర్ధారించడానికి న్యాయవాధుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "న్యాయవాదులకే రక్షణ లేకపోతే సాధారణ ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది?" అని ప్రశ్నించారు. న్యాయవాదుల భద్రత, రక్షణ కోసం అవసరమైతే రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు జిల్లాలోని భువనగిరికి,,రామన్నపే, చౌటుప్పల్, ఆలేరు, యాదగిరి గుట్టలో ,న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదూవ సోమయ్య, అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడ్కా మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నేహాల్,సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్, సుదగాని శ్రీహరి, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా 500 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ.

**మట్టి గణపతిని పూజించండి – పర్యావరణాన్ని రక్షించండి.**
**ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 26,** వినాయక చవితి సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ నందు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కృత్రిమ ,రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి చెరువుల లో, కాలువలలో నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, తద్వారా జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ విష రసాయనాలతో, కృత్రిమ రంగుల తో చేయబడిన విగ్రహాలను కాకుండా మట్టి గణపతి లను పూజించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడం లో భాగస్వాములు అవ్వాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ 500 వందల మట్టి గణపతులను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు , కాలువలు ,గోదారి జలాలు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన నీటి కాలుష్యం భూమి కాలుష్యం వాయు కాలుష్యం అయ్యి భవిష్యత్తులో జీవరాశుల మనుగడ , మనుషుల మనుగడకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి నిర్వాహకులు బాబాజీ , సాయి కుమార్, వంశీ , నవీన్ , చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ మున్సిపల్ కమిషనర్

**-పర్యావరణన్ని కాపాడుకుందాం**

**సి కె న్యూస్ నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ కే భాస్కర్ చేతుల మీదుగా ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సిబ్బంది ఏఈ కుమారస్వామి, ఐ సి మేనేజర్ సంపత్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మరియు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.





## వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ.

**కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్ట్ 26,** పాల్వంచలోని కిన్నెరసాని రోడ్ లో గల ఆర్ఆర్ నేత్రాలయ కంటి హాస్పటల్ ఏర్పాటుచేసి 9 వసంతాలు పూర్తిచేసుకుని 10 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన వినాయక మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఆర్ఆర్ నేత్రాలయ కంటీ హాస్పిటల్ పాల్వంచలో ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినదని ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో చాలామంది పేదలకు ఉచిత కంటే ఆపరేషన్లు చేసినారని ఈ ఉచిత ఆపరేషన్లు చేసినటువంటి డాక్టర్ అలుమోలు భగవాన్, డాక్టర్ వనపర్తి హరికృష్ణ, డాక్టర్ అశోక్ లకు పేద ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని హాస్పిటల్ ఏర్పాటు చేసి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు మూడు రోజులు అనగా 26-8-2025 నుండి 28-08-2025 వరకు ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారని ఈ యొక్క శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎటువంటి డబ్బులు లేకుండా కంప్యూటర్ పై ఉచిత కంటి పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని అలాగే ఆర్ఆర్ నేత్రాలయ వారు ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగకు మట్టి విగ్రహాలు తయారు చేయించి వాటిని తన చేతుల మీదుగా భక్తులకు అందజేయడం తనకు గొప్ప వరమని భక్తులు ఎవరు కూడా ప్లాస్టాపారిస్ విషపూరిత రంగుల వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించవద్దని స్వచ్ఛమైన మట్టితో తయారుచేసిన విగ్రహాలను పెట్టి పూజలు చేసుకోవాలని ప్లాస్టాపారిస్ విషపూరిత రంగుల విగ్రహాల వలన నిమజ్జనం చేస్తున్నటువంటి చెరువులు, నదులు కలుషితంగా మారుతాయి అని ఆ యొక్క విగ్రహాలు నీటిలో కరిగిపోకుండా సంవత్సరాల తరబడి అలాగే ఉంటాయని మట్టితో తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం చేయగానే నీటిలో కరిగిపోతాయని అందుకే మట్టి వినాయకుని విగ్రహాలు మాత్రమే ప్రతిష్ఠించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లమోలు భగవాన్, డాక్టర్ వనపర్తి హరికృష్ణ, డాక్టర్ అశోక్, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, కేసరి రాజేష్, కొండపల్లి సతీష్, సిద్దాని సూర్య, చింతమల్ల గ్లోరీ, బాహటం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేత.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 26.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం గ్రామ శాఖ కమిటీ సభ్యుల సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 42 వేల రూపాయలు కాడిగళ్ల లక్ష్మమ్మకు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం మండల నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ మాజీ కో ఆప్షన్ నెంబర్ రసూల్ ఆకుల మల్లేశం ఏనుగుల నరసింహ కాడిగళ్ల రవి , బందారపు నరసింహ అంబాల ఉషయ్య ఇంజమూరి శివయ్య సాదుల వెంకటేశం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ పాఠశాలలో మట్టి గణపతి విద్యార్థులతో తయారు చేయించడం నేర్పిన ప్రిన్సిపల్ పావని



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** : బ్రిలియంట్ పాఠశాలలో వినాయక చవితి ని పురస్కరించుకొని విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాలు తయారు చేయించడం జరిగినది. దీనిలో భాగంగా ప్రస్తుత రోజుల్లో అందరు ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ విగ్రహాలు ప్రతిష్టిస్తున్నారు కావున ఆ విగ్రహాల వలన కలిగే నష్టాలు మరియు మట్టి గణపతి విగ్రహాల ప్రాముఖ్యతాను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పావని కొటేషశ్వరి, టీచర్స్ యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ,లావణ్య, నాగరాణి, మెహరాజ్, నాగలక్ష్మి, గౌతమి, మౌనిక, అశ్విని,ఉమ, స్వప్న, అఖిల, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో టీచర్, వీఏవో లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం



**గూడూరు సి కే న్యూస్ :**గూడూరు మండలంలో మంగళవారం రోజున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వయోజన విద్యా కార్యక్రమం నవభారత్ సాక్షరత మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక టీచర్ అదే విధంగా గ్రామ వివో లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల గూడూరులో నిర్వహించరు ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి జే రవికుమార్,బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎస్ సత్యనారాయణ ప్రారంభించారు రిసోర్స్ పర్సన్ గా యాకయ్య శ్రీనివాస్ లు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల పరిధిలోని 41 గ్రామ పంచాయతీల నుండి ఒక టీచర్ ఒక వీఎవో చొప్పున శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు త్వరలో ప్రారంభం జరగనున్న నవభారత్ సాక్షరత మిషన్ వయోజన విద్యా శిక్షణ కార్యక్రమంనకు సంబంధించిన పలు శిక్షణ అంశాలను వివరించారు ఈనెల 28న గ్రామ పంచాయతీ స్థాయిలో సాక్షరత మిషన్ వాలంటీర్లకు ఇదే శిక్షణా కార్యక్రమాన్ని టీచర్ వీఎవోలు కలిపి నిర్వహించాలని ఎంఈఓ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం వీరయ్య టీచర్లు వీఎవోలు హాజరయ్యారు

## వినాయక నిమజ్జనం ఘాట్ ఏర్పాట్లను పరిశీలించిన.. మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి.




**ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ ఆగస్టు 26,**వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఆదోని బైపాస్ రోడ్డు లో గల టీబీ ఎల్ ఎల్ సి కాలువ దగ్గర ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఘాట్ ఏర్పాట్లను మంగళవారం ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి
పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం రోజు రద్దీ దృష్ట్యా, ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అందరూ సహకరించాలని, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ. నీరజ , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు పని తీరు మేరుగు పర్చుకొవాలి

- మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి...
- హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి పోలీస్ స్టేషన్ అకస్మిత తనిఖి




**యాచారం ఆగస్టు 26 సి కే న్యూస్** మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు తమ పనితీరు మార్చుకోవాలని మహేశ్వరం డిసిపి సునితారెడ్డి అన్నారు. మంగళవారం మేడిపల్లి గ్రామంలో ఉన్న హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి పోలీస్ స్టేషన్ అమే అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్బంగా అమే మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు ముందుండి పని చేయాలన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి వారి నమ్మకాన్ని గెలుచుకోవాలన్నారు.నెరాల నివారణ మహిళా భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్ భద్రత గురించి అడిగి తెలుసుకున్నారు, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతం చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సిబ్బందికి మార్గ దర్శకాలు అందిచారు. ధర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించిన పైళ్ళను పరిశీలించారు.రికార్డులను పరిశీలీంచారు ఈ కార్యక్రమంలో ఇబ్రహింపట్నం ఎసిపి కెసివి రాజు, గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు. ఫోటోరైటఫ్...02. గ్రీన్ ఫార్మాసిటి పోలీస్ స్టేషన్లో సిబ్బందితో మాట్లాడుతున్న డిసిపి.

# నేరుగా ప్రజలకు 'సాండ్ బజార్' నుండి ఇసుక ను సరఫరా

- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నాణ్యమైన ఇసుక ను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్ ల ఏర్పాటు
- సాండ్ బజార్ ప్రారంభోత్సవం- ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా




**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, సి కే న్యూస్** దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి ఇసుక ను సరఫరా ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఆందోల్ నియోజకవర్గం లో 'రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ' సంగుపేట – జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం అని అన్నారు. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు, ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిజిఎండిసి) ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది. ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు. ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు. సాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు. సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు.
ఇసుక సరఫరా ఆన్లైన్లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా, జిల్లా అదనపు ( స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మార్క్ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, హౌసింగ్, రెవిన్యూ, పోలీస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించకుండా హరిగోశ పెడుతున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు




**సి కే న్యూస్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..**భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు) మండల కమిటీ సమావేశం వెంకన్న అధ్యక్షతన మంగళవారం
మండల కేంద్రము లోని వేజెళ్ళ సైదుల్ రావు భవనంలో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా పై ద్వంద్వ వైఖరి అవలభిస్తున్నాయని విమర్శించారు. ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాలు ముందుగా రావడం,ప్రకృతి సహకరించడంతో రైతులు ఆనందంతో సేద్యానికి ఉపక్రమించారని తెలిపారు. సీజన్ ప్రారంభమయి రెండు నెలలు కావస్తున్నారైతులకు కావలసిన యూరియా అందించ కుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి పై మరొకరు నెపం చూపుతూ భాధ్యత రాయిత్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.దీనికి తోడు అధికారుల నిర్లక్ష్యం వలన ఈ సీజన్లో ఎంత పంట వేశారు ఎంత యూరియా సరిపోతుందో అంచనా వేయడంలో మండల, జిల్లా వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలమైనారని వారు విమర్శించారు ముఖ్యంగా వరి మొక్కజొన్న పంటలకు అతి ప్రధానమైన రసాయన ఎరువు యూరియాను అలాంటి దానిని రైతులకు అందించకుండా రైతులను ప్రభుత్వాలు అరి గోస పెడుతున్నాయని ఆరోపించారు. పనులు వదులుకుని అనేక కిలోమీటర్లు నుండి వచ్చిన రైతులు పొద్దస్తమానం లైన్లో నిలుచున్నా ఒక్క బస్తా కూడా లబించక రైతులు నిరాశతో ఇండ్లపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం
రైతులకు కావలసిన యూరియా ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్,జిల్లా నాయకులు మంద రాజన్న,మండల కార్యదర్శి నంబూరి మదు,ఆనందరావు,అంగిరేకుల నాగేశ్వరావు, వల్లా ల వెంకన్న,తిరుపతి రావు,చంటి,యాకూబ్,పురుషోత్తం,మోహన్,తదితరు లు పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలను చేరాలంటే ఇష్టపడి చదవాలిలయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ వీరన్న

**సి కే న్యూస్ ఆగస్టు 26 మహబూబాబాద్ జిల్లా బయ్యారం:....**ఉన్నత శిఖరాలను చేరుకోవడం కోసం ఇష్టపడి చదివితే సాధ్యం కానిదేమీ లేదని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ వీరన్న తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలంటే విద్యతోనే సాధ్యమని, విద్యార్థినిలు మన ముందు ఒక ఆశయంతో ఒక కోరికతో విద్య నేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని ఉన్నత చదువులు చదివి గ్రామానికి దేశానికి మంచి పేరు తెచ్చి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పరకాల రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి..

యాచారం మండల సహకార కార్యాలయం ముందు ధర్నా...



**యాచారం సి కే న్యూస్** రైతాంగానికి అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐయం పార్టీ అధ్యర్యంలో మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పెద్దెతున అందోళన చేశారు, నినాదాలు నిరసన ధ్వనులతో కార్యాలయం మారు మ్రోగింది. ఈ సంధర్బంగా సిపిఐయం పార్టీ యాచారం మండల నర్సింహ్మా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణాకు సరిపడ యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నాట్లు వేసి నెల రోజులైనా యూరియా దోరుకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాచారం మండలానికి సోసైటీలు, ప్రైవేటు షాపులు కలిసి 900 మేట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేవలం 20 లారీల యూరియా మాత్రమే వచ్చిందన్నారు. ఇంకా 25 లాలీలు రావాల్సి ఉందని అన్నారు. బ్లాక్ మార్కెటులో యూరియా అధిక ధరలకు విక్రయిస్తు వ్యాపారులు సోమ్ము చేసుకుంటున్నారని అరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని విమర్శించారు.అక్రమ నిల్వలపై తనిఖి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు ది. అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, రైతులు రాములు, బోద కృష్ణ,సత్యనారాయణ, వెంకన్న, ఎల్లయ్య,జంగయ్య, నర్సింహ్మా, రాములు జంగయ్య, సత్తయ్య, రాంరెడ్డి, రామచంద్రి తదితరులు ఫాల్గోన్నారు.

# భార్య శవాన్ని ముక్కలు చేసిన భర్త చేసిన అరాచకాలివీ!



వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక అత్యంత క్రూరమైన ఘటన సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. భార్యపై అనుమానం, పరువు తీసిందనే కక్షతో మహేందర్‌రెడ్డి అనే వ్యక్తి తన భార్య స్వాతిని దారుణంగా హత్య చేసి, ఆమె మృతదేహాన్ని ముక్కలు చేసి నదిలో పడేశాడు. ప్రేమ వివాహం చేసుకున్న జంట మధ్య అనుమానం ఎలా ఇంతటి దారుణానికి దారితీసిందో ఈ ఘటన వెల్లడిస్తుంది.

**అనుమానం పెరిగి... గొడవలు శిఖరం చేరి**

మహేందర్‌రెడ్డి, స్వాతి ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లి అయిన నాటి నుంచే మహేందర్‌కి భార్యపై అనుమానం పెరిగింది. ఈ అనుమానం కారణంగా ఇద్దరి మధ్య నిత్యం గొడవలు జరిగేవి. ఒకసారి గర్భవతి అయిన స్వాతి మొదటి సారి అబార్షన్‌కు గురైనప్పుడు ఈ అనుమానం మరింత ముదిరింది. ఈ విషయంపై తీవ్రమైన గొడవ జరిగి కేసు కూడా నమోదైంది. తర్వాత రాజీ కుదిరినా, మహేందర్ మనసులో అనుమానాలు చల్లారలేదు. స్వాతి కాల్‌సెంటర్‌లో ఉద్యోగం చేస్తుండగా, అది మాన్పించేలా ఒత్తిడి తెచ్చాడు. పదేపదే జరిగే గొడవలతో విసిగిపోయిన స్వాతి పెద్దల సమక్షంలో పంచాయతీలు పెట్టించేది.

**మానవత్వం మరిచి.. క్రూరంగా హత్య**

ఆగస్టు 27న వైద్య పరీక్షల కోసం పుట్టింటికి వెళ్తానని స్వాతి చెప్పడంతో మహేందర్‌లో అనుమానం మరింత పెరిగింది. ఇదే విషయంపై గొడవ పడిన తర్వాత మహేందర్ స్వాతిని హత్య చేశాడు. అనంతరం భయంకరమైన రీతిలో ఒక హ్యాక్సా బ్లేడ్‌తో మృతదేహాన్ని ముక్కలుగా చేశాడు. శరీర భాగాలను పెద్ద నల్ల కవర్లలో వేర్వేరుగా ప్యాక్ చేశాడు. హత్య తర్వాత ఆ మృతదేహ భాగాలను తీసుకెళ్లి మూసీ నదిలో పడేశాడు. కాళ్లను యూరియా బస్తాలో పెట్టి, రాయికి కట్టి నదిలో వేయగా, తలను ఒక కాలేజీ బ్యాగులో వేసి తాడుతో కట్టి పడేశాడు. మొండెం మాత్రం ఇంట్లో వదిలిపెట్టాడు.

**నేరం తర్వాత నిస్సంకోచంగా**


భార్యను చంపిన కొన్ని క్షణాల తర్వాత మహేందర్ వ్యవహరించిన తీరు అతని కర్కశత్వాన్ని చూపిస్తుంది. హత్య తర్వాత పాన్‌షాప్ దగ్గర ఆగి సిగరెట్ తాగడం, ఆ తర్వాత తన సోదరికి ఫోన్ చేసి "స్వాతి గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది" అని అబద్ధం చెప్పడం చూస్తే అతను ఎంత నిస్సంకోచంగా ఉన్నాడో అర్థమవుతుంది. పోలీసులు విచారణలో భాగంగా ప్రతాపసింగారం దగ్గర మూసీ నదిలో డీఆర్ఎఫ్ బృందాలతో మృతదేహ భాగాల కోసం వెతికారు. కొన్ని శరీర భాగాలను కనుగొన్న తర్వాత స్వాతి మొండేన్ని పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల ప్రశ్నలకు తట్టుకోలేకపోయిన మహేందర్‌రెడ్డి చివరకు నేరాన్ని అంగీకరించాడు.

**కుటుంబ సభ్యుల ఆందోళన**

ఈ ఘటన తర్వాత స్వాతి స్వగ్రామం కామారెడ్డిగూడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్వాతి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. "అంత్యక్రియలు అత్తింటివారే చేయాలి" అని డిమాండ్ చేశారు. అయితే, మహేందర్‌రెడ్డి తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లిపోవడంతో స్వాతి తండ్రి రాములు సమాజ పెద్దల సలహాతో అంత్యక్రియలు నిర్వహించారు.

ఈ దారుణమైన ఘటన భార్యాభర్తల మధ్య అనుమానం ఎంతటి భయంకరమైన పరిణామాలకు దారితీస్తుందో మరోసారి రుజువు చేసింది. ప్రేమపెళ్లి చేసుకున్న భార్యను మహేందర్‌రెడ్డి అత్యంత క్రూరంగా ముక్కలు చేయడం సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.


# ప్రధాని మోదీ చేతుల మీదుగా మారుతీ సుజుకీ ఈవీ కార్ ఆరంభం.. అదే లక్ష్యం!




మార్కెట్లోకి కొత్త కొత్త కార్లు వస్తున్నాయి. టెక్నాలజీ పెరగడంతో ఎన్నో కొత్త ఫీచర్లతో ఉండే కార్లు వస్తున్నాయి. కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలు అయితే మరికొన్ని పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాలు మార్కెట్లోకి వస్తున్నాయి. అయితే తాజాగా నరేంద్ర మోడీ మారుతి సుజుకీ ఈ విటారా అనే ఎలక్ట్రిక్ కార్ ని తొలిసారి ప్రారంభించారు. ఈ మారుతి సుజుకీ ఈవి కార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఎన్నో ఆసక్తికర విషయాలు మాట్లాడారు. తాజాగా గుజరాత్ లోని హన్సల్ పూర్ లో జరిగిన సుజుకి మోటర్ ప్లాంట్ లో మారుతి సుజుకి ఈ విటారా అనే కారు , హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే మొదటి ప్లాంట్ ను జెండా ఊపి ప్రారంభించారు.అయితే ఎలక్ట్రిక్ కార్ కి సంబంధించి మోడీ తన సోషల్ మీడియా ఖాతాలో ఇంట్రెస్టింగ్ ట్వీట్ కూడా పెట్టారు. "భారతదేశం స్వావలంబన చేస్తున్న అన్వేషణలో ఇది ఒక ప్రత్యేకమైన రోజు" అంటూ చెప్పుకొచ్చారు. అలాగే మారుతి సుజుకి ఈవీ కార్లను ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలకు ఎగుమతి చేయాలి అని చెబుతూ ఎలక్ట్రిక్ కారుకి జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ఈ విటారా మొదటి ఎలక్ట్రిక్ కార్ యూకే కి ఎగుమతి చేస్తున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా మొదటిసారి ఈ విటారా లను యూరప్ లో గత సంవత్సరం చివర్లో ప్రవేశపెట్టారు.అలాగే భారతదేశంలో జరిగిన భారత్ మొబిలిటీ షో 2025 లో దీన్ని ప్రదర్శించారు. ఈ మారుతి సుజుకి ఈ విటారా కారు టయోటా సహకారంతో రూపొందించబడిన 40 %లూ% డెడికేటెడ్ ఈవీ ఫ్లాట్ ఫామ్ పై నిర్మించబడింది. అలాగే ఈ విటారా కారులో రెండు రకాల బ్యాటరీ సదుపాయాలు ఉన్నాయి.ఒకటి 49%ఎకొష్ట్ర% కాగా.. మరొకటి 61%ఎకొష్ట్ర%.ఈ రెండు బ్యాటరీలలో 49 %ఎకొష్ట్ర% తో వచ్చే కారు 189 %చీఎ% టార్క్ ని విడుదల చేయగా..144 హెచ్పీ శక్తిని కలిగి ఉంది. అలాగే 61 %ఎకొష్ట్ర% బ్యాటరీతో వచ్చే కారులో 189 ఎన్ఎం టార్క్, 174 బిహెచ్పిని విడుదల చేస్తుంది.అలాగే ఈ కారులో ఉన్న అతిపెద్ద బ్యాటరీ 500 కిలోమీటర్లకు పైగా వెళ్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొన్నారు.ఇక మారుతి సుజుకీ కంపెనీ జనవరిలో ఈ విటారా ఎలక్ట్రిక్ కారుని ఆవిష్కరించింది. అంతేకాకుండా ఈ ఈవీ కార్ ని 100 దేశాలకు ఎగుమతి చేయాలన్నదే ఈ కంపెనీ లక్ష్యం. ఇండియాలో మారుతి సుజుకి కంపెనీ ఈ ఈ - విటారా ఎలక్ట్రిక్ కార్లను తయారు చేయడం కోసం రూ.2100 కోట్లు ఖర్చు చేసినట్టు ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాచి టకేయుచి తెలిపారు.

# సహస్ర హత్య కేసు : బాలుడి ఫోన్ చూసి షాకైన పోలీసులు







హృదయం కలచివేసే కూకట్‌పల్లి సహస్ర హత్య కేసు అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పదేళ్ల బాలుడు కావడం సమాజాన్ని మరింత కలవరపెడుతోంది. చిన్న వయసులోనే ఒక పిల్లవాడు ఇంత దారుణానికి ఎందుకు పాల్పడ్డాడు, దాని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? అనే విషయాలు ఇప్పుడు బయటపడుతుండడం సంచలనమవుతోంది.

**ఇంటి వాతావరణం.. మానసిక ఒత్తిడి**

సాధారణంగా పిల్లలు తమ చుట్టూ ఉన్న ప్రపంచం నుండే నేర్చుకుంటారు. కానీ ఈ కేసులో బాలుడి జీవితం బాల్యం నుంచే విషాదంతో నిండిపోయింది. ప్రకాశం జిల్లాకు చెందిన ఈ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. బాలుడి తండ్రికి మద్యపానం అలవాటు ఉండడం, ఇంట్లో తరచూ గొడవలు జరగడం వల్ల అతడి మానసిక ఆరోగ్యం దెబ్బతింది. కుటుంబంలో సురక్షితమైన వాతావరణం, ప్రేమ, ఆప్యాయతలు లభించనప్పుడు పిల్లలు బయటి ప్రపంచంలో ఆశ్రయం వెతుక్కుంటారు.

అంతేకాకుండా బాలుడు బలహీనంగా ఉండడం వల్ల తోటి పిల్లల ఎగతాళికి గురయ్యాడని పోలీసులు తెలిపారు. ఇది అతడిలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి, లోలోపల ఒక రకమైన అసహనాన్ని, కోపాన్ని పెంచింది. ఈ పరిస్థితుల్లో అతడికి యూట్యూబ్, వెబ్ సిరీస్‌లు కొత్త ప్రపంచంలా అనిపించాయి. అక్కడ అతడు తన ఊహాలోకంలో బలంగా, ధైర్యంగా ఉండే పాత్రలను సృష్టించుకున్నాడు.

**డిజిటల్ ప్రపంచం: ప్రమాదకరమైన ప్రభావం**

సహస్ర హత్య కేసులో వెలుగులోకి వచ్చిన అత్యంత ఆందోళనకరమైన విషయం బాలుడి ఫోన్లో ఉన్న కంటెంట్. పోలీసులు అతడి ఫోన్‌ను పరిశీలించగా నేరాలకు సంబంధించిన వీడియోలు, నేరం చేసి ఎలా తప్పించుకోవచ్చో చెప్పే యూటెక్స్ట్ , వెబ్ సిరీస్ సన్నివేశాలు ఉన్నాయి. ఒక చిన్న పిల్లవాడికి ఇవన్నీ ఎలా తెలిసాయి, ఎందుకు చూశాడు? అనే ప్రశ్నలకు సమాధానం అతని మానసిక స్థితిలో ఉంది.

అతడు తనను తాను ఒక "క్రిమినల్ వరల్డ్"లో ఊహించుకున్నాడని పోలీసులు తెలిపారు. తన బలహీనతలను కప్పిపుచ్చుకోవడానికి, తోటివారి ముందు తాను భయంకరమైనవాడినని నిరూపించుకోవడానికి ఇటువంటి కంటెంట్‌ను చూశాడు. అంతటితో ఆగకుండా తన ఆలోచనలను ఒక లేఖలో కూడా రాశాడు. అందులో దొంగతనం చేసే విధానం, కత్తితో బెదిరించడం, అవసరమైతే గ్యాస్ లీక్ చేసి పేల్చేయడం వంటి ప్రణాళికలు ఉన్నాయి. ఇది అతడి ఊహాలోకం ఎంత ప్రమాదకరంగా మారిందో స్పష్టం చేస్తోంది.

**హత్య వెనుక ఉద్దేశం: బెదిరించడమా? లేక చంపడమా?**

బాలిక తల్లిదండ్రులు ఇది ఉద్దేశపూర్వక హత్యేనని వాదిస్తున్నప్పటికీ, పోలీసుల ప్రాథమిక విచారణ మరో కోణాన్ని చూపిస్తోంది. "చంపాలనే ఉద్దేశం కాకుండా బెదిరించాలనే ఉద్దేశం ఉండొచ్చు" అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే హత్య జరిగిన తర్వాత బాలుడు కత్తిని శుభ్రం చేయడం, దుస్తులను వాషింగ్ మెషీన్‌లో వేసి సాక్ష్యాలను తొలగించడానికి ప్రయత్నించడం అతడి చాకచక్యాన్ని, నేరాలకు సంబంధించిన అవగాహనను సూచిస్తుంది. ఈ చర్యలన్నీ అతడు వెబ్ సిరీస్‌లు, సినిమాలు చూసి నేర్చుకున్నవేనని పోలీసులు భావిస్తున్నారు. ఎఫ్ఎస్ఎల్ పరీక్షల్లో రక్తపు ఆనవాళ్లు బయటపడటంతో బాలుడే నేరానికి పాల్పడ్డాడని నిర్ధారించారు.

**సమాజం ఏం నేర్చుకోవాలి?**

ఈ సంఘటన ఒక వ్యక్తిగత కుటుంబ సమస్య మాత్రమే కాదు, ఇది సమాజం మొత్తం ఆలోచించాల్సిన విషయం. పిల్లలు ఆన్‌లైన్‌లో ఏ కంటెంట్ చూస్తున్నారు, వారు ఎలాంటి ప్రభావాలకు గురవుతున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, వారి మానసిక స్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అంతేకాకుండా ఇంటర్నెట్ , డిజిటల్ కంటెంట్‌పై సరైన పర్యవేక్షణ ఉండాలి.

ఒక పిల్లవాడు పదేళ్ల వయసులోనే ఒక "క్రిమినల్ వరల్డ్" సృష్టించుకోవడం సమాజంలో పెరిగిపోతున్న హింసాత్మక కంటెంట్ ప్రభావానికి నిదర్శనం. ఈ సంఘటన భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, పిల్లల మానసిక ఆరోగ్యానికి, కుటుంబ వాతావరణానికి, ఆన్‌లైన్ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మనందరికీ ఒక హెచ్చరిక.

# వద్దంటే రుద్దుతున్నారు.. ఏపీలో అధికార, ప్రతిపక్ష పార్టీల్లో అంతే.. !



ఏపీలోని అధికార, ప్రతిపక్ష పార్టీల్లో నాయకులకు ఇచ్చిన పదవుల వ్యవహారం ఇబ్బందిగా మారింది. అధికార టీడీపీలో విపక్ష వైసిపి లో కూడా గత ఎన్నికల తర్వాత క్షేత్రస్థాయిలో నాయకులకు పదవులు అప్పగించారు. వీరంతా పార్టీని డెవలప్ చేస్తారని, ప్రజల్లోకి వెళ్లి పార్టీ తరపున పని చేస్తారని అధినాయకులు భావించారు. అయితే, వారు అనుకున్న విధంగా అయితే క్షేత్రస్థాయిలో నాయకులు పనిచేయడం లేదనేది స్పష్టంగా తెలుస్తోంది. టిడిపిని తీసుకుంటే కార్పొరేషన్ పదవులు సహా నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తున్నారు.

ఇప్పటికే చాలా పదవులు భర్తీ చేశారు. మరి వీరంతా ఎక్కడున్నారు.. ఏం చేస్తున్నారు.. అనే విషయం గమనిస్తే చాలామంది అసంతృప్తితో రగిలిపోతున్నారు. తమకు, తమ స్థాయికి తగిన విధంగా పదవులు దక్కలేదని మెజారిటీ నాయకుల అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ విషయాన్ని పైకి చెప్పలేక మనసులో దాచుకోలేక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విషయంలో కూడా తాము సిఫారసు చేసిన వారికి పథకాలు అందడం లేదని, తమ మాటకు తమ సిఫారసులకు కూడా జిల్లా స్థాయి అధికారులు కానీ ఎమ్మెల్యేలు ఎంపీలు గాని ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని నేతలు గగ్గోలు పెడుతున్నారు.ఇది పార్టీలో అంతర్గతంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉదాహరణకు పార్టీ రాష్ట్ర స్థాయి నాయకత్వంలో కీలక ప్లేసులో ఉన్న ఓ నేత సుమారు పదిమందికి తల్లికి వందనం పథకం కింద సిఫారసు చేశారు. ఇప్పటివరకు ఒక్క దరఖాస్తు కూడా సొమ్ములు పడలేదు. కనీసం పరిశీలనకు కూడా నోచుకోలేదు. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మాజీ మంత్రి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఒక నేత అన్నదాత సుఖీభవ కింద తన నియోజకవర్గంలోని 9 మందికి సిఫారసు చేశారు. వారికి కూడా ఇంతవరకు నిధులు పడలేదు. ఎమ్మెల్యే స్థాయిలోనే ఉన్న వారికి కూడా ఇలా జరుగుతుంటే ఇక తమ పరిస్థితి ఏంటి అని నామినేటెడ్ పదవులు తీసుకున్నవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు తమ స్థాయికి తగిన విధంగా పదవులు లేవని, సుదీర్ఘ కాలంగా పార్టీలో సేవలు అందిస్తున్నామని తమను సరైన విధంగా గుర్తించలేకపోతున్నారన్నది మరికొందరి బాధగా ఉంది. ఇది పార్టీ కార్యక్రమాల పైన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం పై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇక, వైసిపిలో జిల్లా స్థాయి ఇన్చార్జిలను, నియోజకవర్గం ఇంచార్జ్‌లను ఆ పార్టీ అధినేత జగన్ ప్రకటించి నెలలు గడిచిపోయాయి. కానీ ఇప్పటివరకు జిల్లా స్థాయిలో గాని నియోజకవర్గ స్థాయిలో గాని పట్టుమని పదిమంది కూడా స్పందించలేదు.నియోజకవర్గంలో పర్యటించడం లేదు. పార్టీని డెవలప్ చేయడం లేదు. ఈ పరిణామాలను గమనిస్తే తమ స్థాయికి తమ ప్రాంతానికి సంబంధం లేకుండా పదవులను కట్టబెట్టారన్న ఆవేదన వైసీపీలో కూడా కనిపిస్తోంది. దీనిని సరిచేయాలనేది ఆ నాయకులు కోరుతున్న మాట. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంతకుమించి చేయలేమన్నది టిడిపి ఇటు వైసిపి రెండు చెబుతున్నాయి. ఇదే కొనసాగితే పదవులు ఇచ్చిన ప్రయోజనం ఎంతవరకు ఉంటుందనేది, పార్టీలకు ఏ మేరకు మేలు జరుగుతుందనేది ఆలోచన చేయాల్సిన అవసరం కనిపిస్తుంది.

# ఇంకో 6 నెలలే ట్రంప్ ఆరోగ్యం షాకింగ్ నిజం వెలుగులోకి..



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారి ఊహాగానాలు చెలరేగుతున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక టిక్‌టాక్ వీడియోలో ట్రంప్ కేవలం ఆరు నుండి ఎనిమిది నెలలే బతుకుతారనే వాదన వినిపిస్తోంది. ఎపిస్టెమిక్ క్రైసిస్ అనే ఖాతాలో పోస్ట్ అయిన ఈ వీడియోలో, తనను డాక్టరేట్ పొందిన హోమ్ హెల్త్ ఫిజికల్ థెరపిస్ట్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి, ట్రంప్‌కి కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ (హృద్రోగ సమస్య), క్రానిక్ కిడ్నీ వ్యాధి ఉన్నాయని పేర్కొన్నాడు.

ఆ వ్యక్తి మాట్లాడుతూ "ట్రంప్ పాదాలు, చీలమండలలో వాపు దీనికి సంకేతం. వాపు పెరుగుతున్నందునే ఆయన ఎక్కువగా సభల్లో డెస్క్ వెనుక కూర్చుంటున్నారు. ఈ సంకేతాలు చూస్తుంటే ఆయన ఇంకో ఆరు నుండి ఎనిమిది నెలలు మాత్రమే జీవించే అవకాశం ఉంది" అని అన్నాడు.ఇక, ఇటీవల దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో సమావేశమైనప్పుడు ట్రంప్ చేతులపై గాయాలున్న ఫోటోలు బయటకు రావడం, ఆయన ఆరోగ్యం మీద అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. గతంలో ఈ గాయాలను మేకప్‌తో దాచారని కూడా సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది.అయితే, ఈ ఊహాగానాలన్నింటిని వైట్ హౌస్ ఖండించింది. "అధ్యక్షుడు ట్రంప్ ప్రజల మనిషి. ఆయన ప్రతిరోజూ వేలాది మందిని కలుస్తున్నారు, వారితో కరచాలనం చేస్తున్నారు. ఆయన నిబద్ధత, శక్తి ప్రతి రోజు రుజువవుతోంది. ఇలాంటి వదంతులు పూర్తిగా అబద్ధం" అని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టం చేశారు.మొత్తానికి, సోషల్ మీడియాలో ట్రంప్ ఆరోగ్యంపై వినిపిస్తున్న వాదనలకు అధికారికంగా ఎలాంటి ఆధారం లేదు. వైట్ హౌస్ మాత్రం వాటిని కట్టుకథలేనని తేల్చిచెప్పింది.

# బ్యాంకులు ప్రజల కోసమా.. మీ కోసమా? : చంద్రబాబు ఆగ్రహం

రాష్ట్రంలో బ్యాంకులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం బ్యాంకులు ఏర్పాటు చేశారా? లేక.. మీ వ్యక్తిగత లాభాలు పెంచుకునేందుకు ఏర్పాటు చేశారా? అని నిలదీశారు. తాజాగా రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు అనుకూలమైన విధానాలు తీసుకురావాలని తాను గతంలో అనేక సార్లు సూచించానని.. అయినా.. బ్యాంకర్లు నిబంధనల పేరుతో ప్రజలను ఇరకాటంలోకి నెడుతున్నాయని విమర్శించారు. నిబంధనలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలని, కానీ, వారిని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదని వ్యాఖ్యానించారు."ప్రపంచం మారుతోంది. ప్రజలు మారుతున్నారు. కానీ, నిబంధనల పేరుతో మీరే(బ్యాంకులు) మారడం లేదు. ఇది సరికాదు. కాలానికి అనుగుణంగా మీరు మారాల్సిన అవసరం ఉంది." అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు కూడా అనుకూలంగా ఉండే విధానాలు అమలు చేస్తేనే బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే సగంకాలం గడిచిపోయిందన్న సీఎం చంద్రబాబు.. రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఎందుకు ఇవ్వలేక పోయారని బ్యాంకర్లను నిలదీశారు.అంతా అయిపోయిన తర్వాత.. రుణాలు ఇచ్చినా.. రైతులకు ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలన్న స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోందని.. దీనికి బ్యాంకర్ల సహకారం కోరుతున్నామని.. కానీ, ఎవరూ ముందుకు రావడం లేదని అన్నారు. 175 నియోజకవర్గాల్లో చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలి నిర్ణయించామని.. దీనికి కూడా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. %--%మీ స్పందన సరిగా లేకపోతే.. ప్రభుత్వం నుంచి కూడా అలానే స్పందన ఉంటుంది.%--% అని చంద్రబాబు తొలిసారి హెచ్చరించారు.

**నియంత్రణ ఎవరికి?**

బ్యాంకులు వివిధ రూపాల్లో నియంత్రణ విధిస్తున్నాయని.. చిన్న మొత్తం అప్పునకే ప్రజలను బ్యాంకుల చుట్టూ పత్రాల కోసం తిప్పుతున్నారని అన్నారు. ఇలాంటి నియంత్రణలు ఎందుకని ప్రశ్నించారు. ప్రజలను నియంత్రించడం వల్ల బ్యాంకులు పుంజుకుంటాయా? అని ప్రశ్నించారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాల్సిన బ్యాంకులే ఇంకా నిబంధన చట్రం నుంచి బయటకు రాలేక పోతున్నాయన్నారు. బ్యాంకులు తమ తీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## స్థానిక యుద్ధంలో కారు స్పీడ్ అందుకోలేదా? బ్రేకులు తప్పవా?

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ఈ రెండేళ్ల పాలనపై కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. అదేమంటే అధికారంలో ఉండటంతో బలం, బలగానికి సంబంధించి మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో అది ముందుకు వెళ్లే అవకాశముంది. కానీ బీఆర్ఎస్ విషయంలో అలా చూడలేం. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా పెద్దగా సక్సెస్ ఫుల్ గా పనిచేయలేదన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.

**ఫామ్ హౌస్ కే పరిమితమయి...**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆయన అప్పుడప్పుడు జనంలోకి వచ్చినా అది పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే. ఇక గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిగి కొన్నినెలలు గడిచాయి. వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఇకపై జనంలోనే ఉంటానని కేసీఆర్ చెప్పారు. ఏప్రిల్ లో జరిగిన ఈ బహిరంగ సభ తర్వాత కేసీఆర్ జనంలోకి వచ్చింది లేదు. ఎక్కడా కార్యక్రమాల్లో పాల్గొంది లేదు. ఆయన చెప్పిన మాట మీద నిలబడదు అనడానికి ఇది ఉదాహరణ అని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ సభ జరిగిన తర్వాత ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత గళం విప్పకపోవడాన్నికూడా కొందరు తప్పుపడుతున్నారు.

**రెండుగా చీలడంతో...**

ఇక అదేసమయంలో బీఆర్ఎస్ లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల మధ్య ఆధిపత్య పోరు కూడా ప్రజల్లో పార్టీని పలుచన చేసింది. పార్టీ క్యాడర్ లోనూ అయోమయం నెలకొంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీలో రెండు గ్రూపులు అయితే ఉన్నాయన్నది కవిత రాస్తున్న లేఖల ద్వారా బయటపడుతుండటంతో నవ్వులపాలయింది కారు పార్టీ. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలనుకున్నా ముందు ఫ్యామిలీ సర్కస్ మాటేమిటని ప్రత్యర్థులు ప్రశ్నించే అవకాశముంది. అలాగే ఇప్పుడు రెండు గ్రూపులు కారు పార్టీలో బహిరంగంగా సవాళ్లు విసురుకుంటుండటంతో క్యాడర్ లో కూడా నిరుత్సాహం నెలకొంది. ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాల్సి ఉంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వెళ్లినా ఫలితం ఎంత మేరకు కనిపిస్తుందన్నది ఆ పార్టీ నేతలకు మింగుడపడటం లేదు.

# ఈ కాలుష్యం చాలా డేంజర్.. సంతాన లోపం, కిడ్నీ సమస్యలు.. ప్రమాదాలెన్నో





కాలుష్యం.. ప్రపంచమంతటినీ వణికిస్తున్న భూతమిది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ కాలుష్యం పెరిగిపోతూనే ఉంది. మానవ మనుగడపై ప్రభావం చూపుతూనే ఉంది. గుండె సంబంధిత జబ్బులతో సంభవిస్తున్న మరణాల్లో 75 శాతం, ఊపిరితిత్తుల వ్యాధులతో జరుగుతున్న మరణాల్లో 25 శాతం కేవలం గాలి కాలుష్యం కారణంగానేనని ఇప్పటికే పరిశోధకులు నిర్ధారించారు. ముఖ్యంగా భారత్, చైనా దేశాలతో కూడిన ఆసియా ఖండం ప్రాంతంలో కాలుష్యం కారణంగా మరణాలు మరింత ఎక్కువని గుర్తించారు. అంతేకాదు కాలుష్యం కారణంగా వంధ్యత్వం, ఎముకలు గుల్లబారిపోవడం వంటి శారీరక సమస్యలతోపాటు మానసిక సమస్యలూ తలెత్తుతాయని తాజాగా పలు పరిశోధనల్లో తేల్చారు. మరి ఈ ప్రమాదాలు, వాటిని నివారించే మార్గాలు తెలుసుకుందాం..

**వంటగది నుంచి వాహనాల పొగ దాకా..**

వాయు కాలుష్యం నేడు ప్రపంచాన్ని వణికిస్తున్న అతి పెద్ద సమస్య. మనకుకనిపించే కాలుష్యం పొగ గొట్టాల నుంచి, శిలాజ ఇంధనాల దహనం నుంచి, వాహనాలు తదితర వాటి నుంచి ఎక్కువగా వెలువడుతోంది. వీటి వల్ల అతి ప్రమాదకరమైన గోధుమ రంగు పొగ మంచు (బ్రౌన్ హెజ్) వాతావరణంలో ఏర్పడుతోంది. ఇది మనిషిఆరోగ్యానికి చాలా ప్రమాదకరమైనదని అమెరికన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

శిలాజ ఇంధనాలు అంటే పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంటి వాటిని మండించినప్పుడు అతి సూక్ష్మమైన కణాలు (అల్ట్రా ఫైన్ పార్టికల్స్) వెలువడుతాయి.

వీటి నుంచే కాకుండా గ్యాస్ ఆధారిత వాహనాల నుంచి వచ్చే పొగ, గడ్డిని కోసే యంత్రాలు (లాన్ మూవర్స్), కట్టెలను కాల్చడం, ఎండిపోయిన ఆకులను కాల్చలడం, స్మోకింగ్ ద్వారా కూడా అల్ట్రాఫైన్ పార్టికల్స్ గాలిలో కలుస్తున్నాయి.



ఇవి ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమైనవి.

అంతేకాకుండా వంట గదిలో చికెన్, మటన్ వంటకాలు చేసేటప్పుడు కూడా ఈ కణాలు వెలువడుతున్నాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

ఇవి వేగంగా గాలిలో కలిసిపోతాయని, తర్వాత ఒకదానికొకటి కలసి పెద్ద కణాలుగా మార్పు చెందుతాయని గుర్తించారు. ఈ అల్ట్రాఫైన్ పార్టికల్స్ రహదారుల పక్కన ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.

**సంతాన సామర్థ్యం తగ్గిపోవడం**

గాలిలో అత్యధిక కాలుష్యం కారణంగా పురుషుల్లో వంధ్యత్య సమస్య తలెత్తుతోందని తైవాన్ కు చెందిన పరిశోధకులు తేల్చారు. కాలుష్యం వల్ల పురుషుల్లో వీర్య కణాల నాణ్యత తగ్గిపోతోందని గుర్తించారు. 15 నుంచి 49 ఏళ్ల మధ్య వయసున్న దాదాపు 6,500 మంది పురుషుల్లో వీర్య కణాల ఉత్పత్తి, వాటి పరిస్థితి, క్రియాశీలత తదితర అంశాలపై మూడు నెలల పాటు అధ్యయనం చేశారు. ఈ ఫలితాలను రెండేళ్ల సమయానికి అన్వయించి.. అంచనాలను రూపొందించారు.

గాలిలో చేరే పర్టిక్యులేట్ మేటర్ (%పీఎం%) అత్యధిక స్థాయిల్లో పీల్చడం వల్ల వీర్య కణాల ఆకారం, పరిమాణం అసాధారణంగా మారిపోయినట్లు పరిశోధకులు గుర్తించారు. (పర్టిక్యులేట్ మేటర్ అంటే గాలిలో చేరే అతి సూక్ష్మ రసాయన కణాలు, దుమ్ము, ధూళి కణాలు).

అయితే వారిలో వీర్య కణాల సంఖ్య మాత్రం తగిన సంఖ్యలోనే ఉన్నట్లు నిర్ధారించారు. కానీ వాటి సామర్థ్యం లోపించడం కారణంగా.. ఈ వీర్య కణాలు గర్భధారణ కోసం పనికిరానివిగా మారిపోతున్నాయని తేల్చారు.

**ఎముకలు గుల్లబారి విరిగిపోవడం**

ఆస్టియో పోరోసిస్.. అంటే ఎముకల కణాల్లో సాంద్రత తగ్గి గుల్లబారిపోయే సమస్య. దీనివల్ల ఎముకల్లో పటుత్వం తగ్గిపోయి చిన్న దెబ్బ తగిలినా విరుగుతాయి. సాధారణంగా వయసు మీద పడిన కొద్దీ ఎముకల్లో పటుత్వం తగ్గుతూ ఆస్టియో పోరోసిస్ సమస్య తలెత్తుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా ఆస్టియో పోరోసిస్ కారణంగా సుమారు 89 లక్షల మంది ఎముకలు విరిగే సమస్య (కాళ్లు, చేతులు, ఇతర భాగాల్లో ఎముకలు విరగడం) బారిన పడుతున్నట్లు ప్రపంచ ఆస్టియోపోరోసిస్ ఫౌండేషన్ లెక్కతేల్చింది. అయితే గాలి కాలుష్యం ఈ ఆస్టియోపోరోసిస్ సమస్య మరింతగా పెరగడానికి కారణమవుతోందని అమెరికన్ శాస్త్రవేత్తలు నిర్ధారించారు. గాలి కాలుష్యానికి గురైనప్పుడు శరీరంలో పారా థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతోందని, ఇది ఆస్టియో పోరోసిస్ కు దారి తీస్తోందని గుర్తించారు. ది లాన్సెట్: ప్లానెటరీ హెల్త్ జర్నల్ లో వారి అధ్యయన నివేదిక ప్రచురితమైంది.

**అమెరికన్ శాస్త్రవేత్తలు రెండు దశల్లో ఈ అధ్యయనం చేశారు.**

తొలి దశలో కాలుష్యం ఎక్కువగా ఉండే ఒక ప్రాంతాన్ని, కాలుష్యం అతి తక్కువగా ఉండే మరో ప్రాంతాన్ని ఎంచుకున్నారు. ఈ ప్రాంతాల్లో 65 ఏళ్లు పైబడిన 92 లక్షల మందికి సంబంధించిన వైద్య రికార్డులను పరిశీలించారు. 2003 నుంచి 2010 వరకు ఏడేళ్లకు సంబంధించిన డేటాను సేకరించి విశ్లేషించారు. ఏయే ప్రాంతంలో ఏ సమయంలో ఎంత మంది ఎముకలు విరిగిన సమస్యతో బాధపడింది లెక్కించారు. ఆయా సమయాల్లో ఏ ప్రాంతంలో ఎంత గాలి కాలుష్యం నమోదైంది పోల్చి చూశారు. మొత్తంగా కాలుష్యం స్థాయి అధికంగా నమోదైన ప్రాంతాలకు చెందినవారిలో ఆస్టియోపోరోసిస్ సమస్య ఎక్కువగా ఉందని, ఎముకలు విరిగే సమస్య కూడా ఎక్కువగా ఉందని గుర్తించారు.

ఇక శాస్త్రవేత్తలు రెండో దశలో వాహనాల కాలుష్యం అత్యధికంగా ఉండే ఓ పట్టణ ప్రాంతాన్ని ఎంచుకుని పరిశోధన చేశారు. 35 ఏళ్ల నుంచి 55 ఏళ్ల మధ్య వయసున్న 692 మంది పురుషులకు సంబంధించి.. కొన్నేళ్ల వైద్య రికార్డులను పరిశీలించారు. కాలుష్యం తక్కువగా ఉండే ప్రాంతాల వారితో పోల్చితే.. కాలుష్యం అధికంగా ఉన్న ఈ పట్టణ ప్రాంతాల వారిలో పారా థైరాయిడ్ హార్మోన్ స్థాయి తక్కువగా ఉందని, ఆస్టియో పోరోసిస్ సమస్య అధికంగా ఉందని గుర్తించారు. శరీరంలో ఎముకల నిర్మాణం, ఎముకలు పటిష్టంగా ఉండడం కోసం పారాథైరాయిడ్ హార్మోన్ కీలకంగా పనిచేస్తుంది. ఇది తక్కువగా ఉండడం కారణంగా ఎముకలు గుల్లబారుతాయి.

**పక్షవాతం ముప్పు కూడా..**

గాలి కాలుష్యం కారణంగా పక్షవాతం వచ్చే ముప్పు కూడా పెరుగుతోందని అమెరికన్ శాస్త్రవేత్తలు ఇటీవలి ఓ అధ్యయనంలో తేల్చారు. పక్షవాతం, దాని సంబంధిత సమస్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది మరణిస్తున్నట్లు అంచనా. దీని బారినపడి ఎంతో మంది శారీరక వైకల్యం పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తలు పక్షవాతానికి, కాలుష్యానికి మధ్య సంబంధంపై పరిశోధన చేశారు. ప్రపంచవ్యాప్తంగా 28 దేశాలకు చెందిన 62 లక్షల మంది పక్షవాతం బాధితులపై జరిగిన 94 అధ్యయనాలను ఒక చోట క్రోడీకరించి పరిశీలించారు. 1948 నుంచి 2014 మధ్య సుదీర్ఘంగా జరిగిన ఆ అధ్యయనాల ఆధారంగా.. పక్షవాతం సమస్యలకు, గాలిలో హానికర రసాయనాలు, పర్టిక్యులేట్ మేటర్ స్థాయిలకు మధ్య సంబంధమున్నట్లు గుర్తించారు.

విపరీతంగా గాలి కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో చిన్న వయసులోనే పక్షవాతం బారిన పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనంలో నిర్ధారించారు.

ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని.. ఇతర సమస్యలతో పాటు గాలి కాలుష్యం కూడా తోడై బ్రెయిన్ స్ట్రోక్ వంటివాటికి కారణమవుతోందని వారు చెబుతున్నారు.

**కిడ్నీల పనితీరుకు దెబ్బ**

విపరీతంగా గాలి కాలుష్యానికి లోనవుతున్న వారిలో మూత్రపిండ (కిడ్నీ) సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు అమెరికన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ శాస్త్రవేత్తలు గుర్తించారు. గాలిలోని కలుషితాలు ఊపిరితిత్తుల ద్వారా రక్తంలోకి చేరుతున్నాయని, ఆ కలుషితాలను తొలగించే క్రమంలో కిడ్నీలు దెబ్బతింటున్నాయని తేల్చారు. వారు ఈ అంశంపై చాలా పెద్ద పరిశోధనే చేశారు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన శాటిలైట్ల ద్వారా పలు ప్రాంతాల్లో గాలి కాలుష్యం స్థాయిలను లెక్కించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నివసించే సుమారు 20 లక్షల మందికి సంబంధించిన వైద్య రికార్డులను విశ్లేషించారు.

గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కిడ్నీ సంబంధిత సమస్యలు ఏటేటా బాగా పెరిగిపోతున్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

అత్యధిక కాలుష్యం స్థాయిలే కాదు.. కొంచెం కాలుష్యంతోనూ కిడ్నీల పనితీరుపై ప్రభావం పడుతుందని.. కాలుష్యం స్థాయిని బట్టి సమస్యల తీవ్రత ఉంటుందని అమెరికాకు చెందిన సెయింట్ లూయిస్ హెల్త్ కేర్ సిస్టమ్ డైరెక్టర్ జియాద్ అల్లీ పేర్కొన్నారు.

**కాలుష్యంతో అధిక రక్తపోటు ముప్పు...**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కమ్ముకుంటున్న సమస్యల్లో అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఒకటి. కాలుష్యం కారణంగా కూడా ఈ సమస్య మరింతగా ఉధృతమవుతున్నట్లు యురోపియన్ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇందుకోసం స్పెయిన్, జర్మనీ, డెన్మార్క్, స్వీడన్, నార్వే తదితర దేశాలకు చెందిన 41 వేల మందిపై 2008 నుంచి 2015 వరకు పరిశోధన చేశారు. సర్వే కోసం ఎంచుకున్న సమయంలో వారెవరికీ కూడా అధిక రక్తపోటు సమస్య లేదు. అనంతరకాలంలో 15 శాతం మందికి ఈ సమస్య తలెత్తింది. అధ్యయనం చేసిన వారిలో అధిక రక్తపోటు సమస్య తలెత్తిన వారి వివరాలను పరిశీలించగా.. వారంతా గాలి కాలుష్యం అధికంగా ఉండే ప్రాంతాల్లోనే నివసిస్తున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

గాలిలో రసాయన కలుషితాలు, పర్టిక్యులేట్ మేటర్ ఊపిరితిత్తుల ద్వారా శరీరంలో చేరి ఆరోగ్య సమస్యలను తలెత్తుతున్నాయని, అధిక రక్తపోటు సమస్యకు దారి తీస్తోందని పరిశోధనకు నేతృత్వం వహించిన జర్మనీ హెన్రిచ్ హేయిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బార్బరా హాఫ్ మన్ వెల్లడించారు.

**గర్భస్త శిశువుల ఎదుగుదలపై ప్రభావం**

గాలిలో ఉండే హానికరమైన, విషపూరిత రసాయనాలు గర్భస్థ శిశువుల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అమెరికన్ పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా గర్భం తొలి దశలో అంటే ఒకటో నెల నుంచి మూడో నెల వరకు ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. న్యూయార్క్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ జేసన్ బ్లమ్ నేతృత్వంలోని బృందం దీనిపై పరిశోధన చేసింది. అమెరికాలోని పలు ప్రాంతాల్లో చిన్నారులకు జన్మనిచ్చిన మహిళల వైద్య రికార్డులను, ఆయా ప్రాంతాల్లో కాలుష్యం స్థాయిలను వారు విశ్లేషించారు. దీంతోపాటు ప్రయోగశాలలోనూ గర్భస్థ ఎలుకలపై పరిశోధన చేశారు.

కాలుష్యం కారణంగా గర్భంలో పిండం ఎదుగుదల దెబ్బతింటుందని, నెలలు నిండకముందే కాన్పు జరుగుతుందని పరిశోధనలో తేలినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ముఖ్యంగా గర్భం తొలిదశలో అంటే తొలి మూడు నాలుగు నెలల పాటు తీవ్ర స్థాయిలో కాలుష్యానికి గురైతే.. బిడ్డ చాలా తక్కువ బరువుతో జన్మిస్తున్నట్లుగా వెల్లడైంది.

**కలుషితాలతో మానసిక సమస్యలు**

కలుషితమైన గాలి కారణంగా శారీరక సమస్యలే కాదు.. మానసిక సమస్యలూ తలెత్తుతున్నట్లు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ పరిశోధకులు తేల్చారు. దీనిపై అమెరికాలోని పలు ప్రాంతాల్లో గాలి కాలుష్యం డేటాను సేకరించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం రికార్డులతో సరిపోల్చి విశ్లేషించారు. కాలుష్యం తక్కువగా ఉన్న ప్రాంతాలతో పోలిస్తే.. ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని వారు 17 శాతం ఎక్కువగా మానసిక సమస్యలు, ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు.

ఇక పురుషులతో పోలిస్తే.. మహిళలపై గాలి కాలుష్యం ఎక్కువ ప్రభావం చూపుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. వీరు ఏకంగా 39 శాతం మంది మానసిక ఒత్తిళ్లతో బాధపడుతున్నట్లు తేల్చారు.

గాలిలోని కలుషితాలు.. మనలో ఒత్తిడిని పెంచే హార్మోన్లు ఎక్కువగా విడుదలవడానికి కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికితోడు కలుషితమైన గాలి కారణంగా వచ్చే శ్వాస సమస్యలు, చర్మ సమస్యలు వంటివి కూడా ఒత్తిడిని పెంచుతున్నాయని పేర్కొంటున్నారు.

**అన్నీ కలిసి గుండె జబ్బులు**

గాలిలో కలుస్తున్న వాహనాల పొగ, ఫాక్టరీలు, ఇతర కలుషితాల కారణంగా గుండె పోటు, కవాటాలు, రక్తనాళాలు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నట్లు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ హెచ్చరిస్తోంది. ఆల్కాహాల్, కాఫీ వంటి వాటి అతి వినియోగం కారణంగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఎంతగా ఉందో.. గాలి కాలుష్యం కారణంగా అంతే ప్రమాదం ఉందని స్పష్టం చేస్తోంది. ఇందుకోసం అమెరికన్ హార్ట్ అసోసియేషన్ శాస్త్రవేత్తలు 1960 నుంచి 2010 మధ్య జరిగిన 36 అధ్యయనాల ఫలితాలను క్రోడీకరించి పరిశీలించారు.

మొత్తంగా సంభవిస్తున్న గుండెపోటు ఘటనల్లో 5 నుంచి 7 శాతం వరకు గాలి కాలుష్యమే కారణమని వెల్లడైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ముఖ్యంగా ఇతర జబ్బులతో బాధపడుతున్నవారు గాలి కాలుష్యానికి లోనైతే గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
బుధవారం | తెలంగాణ
27 ఆగస్టు 2025
cknews@gmail.com
CINEMA NEWS
Follow: @cknews

# టైగర్ వర్సెస్ రణబీర్: ఫ్యాన్ వార్ పీక్స్



తెలుగు నుంచి తేజ సజ్జా %-%మిరాయ్%-%, హిందీ నుంచి వివేక్ అగ్నిహోత్రి %-%ది బెంగాల్ ఫైల్స్%-% చిత్రాలు విడుదలవుతుండగా, అదే సీజన్ లో టైగర్ ష్రాఫ్ నటించిన %-%భాఘి 4%-% విడుదలకు సిద్ధమవుతోంది. యాక్షన్ థ్రిల్లర్ కేటగిరీలో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇటీవలే విడుదలై అందరినీ షాక్ కి గురి చేసింది. ఈ సినిమాలో హద్దుమీరిన రక్తపాతం, హింసను ప్రజల తట్టుకోలేకపోయారు. యానిమల్ లో ప్రదర్శించిన హింసను మించి పది రెట్లు టైగర్ ష్రాఫ్ సినిమాలో హింస కనిపించిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎటు చూసినా రక్తం ఏరులై పారినట్టు చూపించారు. క్రూరత్వం, రక్తపాతం, హింస ఎంతగా పెరిగితే అంత పెద్ద హిట్టు కొడతామనే భ్రమ ఇటీవల మేకర్స్ లో కనిపిస్తోంది. కన్నడ దర్శకుడు నమ్మ హర్ష కూడా ఇందుకు అతీతుడు కాదు. అతడు భాఘి 4 చిత్రాన్ని విపరీతమైన హింస, రక్తపాతం నేపథ్యంలో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తీర్చిదిద్దాడు. టీజర్ పై విమర్శలు వెల్లువెత్తాయి. అతడు సినిమా మొత్తం ఇలాంటి హింసాత్మక సన్నివేశాలతో చూపిస్తే, దానిని ఫ్యామిలీ ఆడియెన్ చూడటం చాలా కష్టం. అందుకే సెన్సార్ క్లీన్ గా ఏ సర్టిఫికెట్ ని జారీ చేసింది. అయితే కేవలం ఏ సర్టిఫికెట్ జారీ చేయడం మాత్రమే కాదు, ఈ సినిమా నుంచి అదుపు తప్పిన హింసను తగ్గించకపోతే అది థియేటర్లలో రోతగా ఉంటుందని కూడా విశ్లేషిస్తున్నారు.సోషల్ మీడియాల్లో ప్రస్తుతం భాఘి 4 వర్సెస్ యానిమల్ ఫ్యాన్ వార్ ముదిరి పాకాన పడింది. భాఘి 4లో ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని - యానమిల్ - నుంచి కాపీ కొట్టారని, తీవ్రమైన రక్తపాతం హింసకు సంబంధించిన సన్నివేశాలను ఆ సినిమా నుంచి కాపీ చేసారని రణబీర్ అభిమానులు విమర్శిస్తున్నారు. అయితే యానిమల్ చిత్రంలో చాలా సన్నివేశాల్ని ఇతర సినిమాల నుంచి కాపీ కొట్టారని టైగర్ ష్రాఫ్ అభిమానులు ప్రతిదాడి చేస్తున్నారు. అయితే ఇరు వర్గాల ఫ్యాన్స్ తమ సినిమాలను సమర్థించుకుంటున్నారు. అయితే యానిమల్ చిత్రంలో బలమైన సన్నివేశాలకు అనుగుణంగా మాత్రమే యాక్షన్ ఎపిసోడ్లను పండించడంలో సందీప్ వంగా మాస్టర్ క్రాఫ్ట్ ను అందరూ ప్రశంసించారు. - మార్కో - అనే కన్నడ చిత్రంలోను కథానాయకుడి హింస శ్రుతిమించింది. కానీ లాజిక్ కి అందని ట్విస్టులతో సినిమా రక్తి కట్టించింది.



**నికితా దత్తా తన లేటెస్ట్ రెడ్ గౌన్‌తో క్లాసిక్ స్టైల్‌ని ఛేదించింది**



**సాక్షి మాలిక్ యొక్క యూరోపియన్ ఎస్కేప్**



## మోక్షజ్ఞ మిస్సయినా ఘట్టమనేని హీరోతో జాక్ పాట్

మేటి కథానాయిక రవీనా టాండన్ పరిచయం అవసరం లేదు. నందమూరి బాలకృష్ణ -దబంగారు బుల్లోడు%-% చిత్రంలో గ్లామరస్ యాక్ట్ తో హృదయాలను కొల్లగొట్టింది ఈ బ్యూటీ. 90ల నాటి యూత్ కలల రాణిగా వెలిగిపోయింది. అందానికి అందం, డ్యాన్సింగ్ ట్యాలెంట్ తో ఈ బ్యూటీ బాలీవుడ్ ని ఏలింది. అందుకే రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ టాలీవుడ్ ఎంట్రీ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**దేవగన్ మేనల్లుడితో ఎంట్రీ..**

రాషా ఇప్పటికే -ఆజాద్- అనే చిత్రంతో బాలీవుడ్ లో కథానాయికగా పరిచయమైంది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్ మేనల్లుడు అమన్ దేవగన్ సరసన నాయికగా నటించింది. ఈ చిత్రంలో - ఉయ్ అమ్మా... - పాటతో ఒక ఊపు ఊపిన రాషా భవిష్యత్ పై చాలా అంచనాలేర్పడ్డాయి.

**ఏమైందో ఏమో కానీ..!**

కొద్దిరోజుల క్రితం నటసింహా నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ సరసన రాషా తడానీ కథానాయికగా పరిచయమవుతుందని ప్రచారమైంది. కానీ ఆ ప్రాజెక్ట్ అనూహ్యంగా ఆగిపోయిందని కథనాలొచ్చాయి. ఆ తర్వాత ఘట్టమనేని కుటుంబ హీరో జయకృష్ణ సరసన రాషా తడానీ కథానాయికగా ఎంపికైందని కూడా గుసగుసలు వినిపించాయి. తాజా సమాచారం మేరకు ఈ సినిమా త్వరలో చిత్రీకరణకు వెళ్లనుందని తెలుస్తోంది.

**మహేష్ కుటుంబ హీరో..**

జయకృష్ణ మహేష్ అన్నగారైన ఘట్టమనేని రమేష్ బాబు కుమారుడు. అతడు నటన, డ్యాన్సులు, ఫైట్స్ లో పరిపూర్ణంగా శిక్షణ పొందాడు. ఆర్.ఎక్స్ 100 ఫేం అజయ్ భూపతి జయ కృష్ణను లాంచ్ చేస్తున్నారని, ప్రీ-ప్రొడక్షన్ కొనసాగుతోందని తెలిసింది. వైజయంతి మూవీస్- ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కాస్టింగ్ సహా క్రూ గురించి ఇంకా వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. టైటిల్ ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

**మోక్షజ్ఞతో ఛాన్స్ ఉంది:**

టాలీవుడ్ లో బడా ఫ్యామిలీస్ నుంచి వస్తున్న నటవారసుల సరసన రాషా అవకాశాలు అందుకోవడం ఆసక్తిని కలిగిస్తోంది. తదుపరి నందమూరి మోక్షజ్ఞ సరసన కూడా రాషాకు అవకాశం ఉంది. మోక్షజ్ఞ ప్రస్తుతం తన రూపాన్ని మార్చుకుని స్మార్ట్ గా కనిపిస్తున్నాడు. అతడు పూర్తిగా స్లిమ్ అయ్యాడు. ఈ ఏడాది చివరి నాటికి హీరోగా తన డెబ్యూ చిత్రాన్ని ప్రకటించే అవకాశం ఉంది.